# కాంగ్రెస్ వస్తే పథకాలన్నీ ఖతం

## తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు, నవంబర్ 8: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పథకాలన్నీ ఖతమేనని అందుకు ప్రజలు బీఆర్‌ఎస్‌కే ఓటు వేయాలని తాండూరు బీఆర్‌ఎస్ అభ్యర్థి పి. రోహిత్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు పట్టణంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి విశ్రాంత ఉద్యోగులతో పాటు ముఖ్య నేతలను, ప్రజలను ఇంటింటికీ వెళ్లి కలిసి ప్రచారం చేశారు. మరో వైపు భార్య ఆర్తిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ దీప, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వీణ పట్టణంలోని వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. తాండూరులో రోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధితో పాటు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్లతో అభివృద్ధి, రూ.1648.12 కోట్లతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. ఐదేండ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని తెలిపారు. తాండూరు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచేవిధంగా పనిచేస్తూ... సీఎం కేసీఆర్ సహకారంతో తాండూరును అన్నివిధాలుగా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో మళ్లీ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.


కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి


# మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి


ధారూరు: నాగారం గ్రామంలో..


ధారూరు: మైలారం గ్రామంలో..

ధారూరు, నవంబర్ 8: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. బుధవారం కేరెళ్లి, కొండాపూర్ ఖుర్దు, కుక్కింద, నాగారం, కుమ్మరిపల్లి, మైలారం, తరిగోపుల గ్రామాల్లో పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్‌లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను భారీ మెజారిటీతో గెలుపించుకుందామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆనంద్‌ను గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజూనాయక్, మం డల మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కావలి అంజయ్య, రాజూ గుప్తా, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్, నాయకులు రవీందర్ రెడ్డి, నరోత్తం రెడ్డి, బలవంత్ రెడ్డి, మునీరొదీన్, మాణిక్యం, రాములు, శ్రీపతి రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మయ్య, శ్రీనివాస్, శ్రీశైలం, జైపాల్ రెడ్డి, అంజయ్య, బాలునాయక్, చంద్ర మౌళి, చంద్రయ్య, యాదయ్య, వెంకటయ్య, దేవేందర్, శ్రీనివాస్, రాములు, రాఘ వేందర్‌రెడ్డి, హఫీజ్, వెంకట్ రెడ్డి, నర్సింహారెడ్డి, వెంకటయ్య, గోపాల్, రాజు పాల్గొన్నారు.

**మర్పల్లి:** అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యే ఆనంద్‌ను గెలిపించుకుందామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాములు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం అన్నారు. బుధవారం బంట్వారం మండల కేంద్రంలో వారు గ్రామస్తులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి పనులు చేశారని గుర్తుచేశారు.. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమతి మండలాధ్యక్షుడు ఖాజాపాషా, బీఆర్‌ఎస్ శ్రేణులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు. అలాగే మర్పల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ యాదయ్య, బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆనంద్‌ను మరోసారి గెలిపించుకుని మరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు..


బంట్వారంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


మర్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో..

# కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు

మర్పల్లి, నవంబర్ 8: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మోమిన్‌పేట సీఐ ఆంజనేయులు అన్నారు.. బుధవారం మర్పల్లి మండల కేంద్రంతో పాటు పట్లూర్, పంచలింగాల్, సిరిపురం గ్రామాల్లో కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు భద్రతా పరంగా పూర్తిస్థాయిలో భరోసా కల్పించేందుకు గ్రామాల్లో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.



## ఊపందుకున్న ప్రచారం...


తాండూరు: తాండూరు పట్టణంలో బుధవారం ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న



వికారాబాద్, నవంబర్ 8 : పట్టణంలోని 6వ వార్డు పోలీస్ కాలనీలో వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పుష్పలతారెడ్డి, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు బాబ్యానా యక్, నాయకులు దేవదాసు, భక్తవత్సలం, షకీల్, అనీల్, గోపాల్ పాల్గొన్నారు.



పెద్దేముల్, నవంబర్ 8 : తాండూరు ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే మాతృమూర్తి, వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని అన్నారు. బుధవారం మండల పరిధిలోని రేగొండి గ్రామంలో సర్పంచ్ హైదర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ హైదర్, మహిళా కన్వీనర్ శకుంతల, అఫ్రోజ్ హైదర్, బీఆర్‌ఎస్ నాయకులు రమేశ్, నగేశ్, సంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**యాలాల్:** తాండూరు నియోజకర్గంలో కారు హోరుతో... ప్రతిపక్షాలు బేజారయ్యాయని వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని అన్నారు. యాలా ల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన కొర్విచేడ్‌ఘని గ్రామస్తులు



బషీరాబాద్, నవంబర్ 8 : ఎమ్మెల్యే రోహిత్ తండ్రి విఠల్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని కొర్విచేడ్‌ఘని గ్రామస్తులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వడ్డే శ్రీనివాస్, నాయకులు గోపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, నవీన్‌రెడ్డి, తిరుపతి, కోటప్ప, అంబన్న తదితరులు ఉన్నారు.

### రేవంత్‌రెడ్డిని నమ్మొద్దు

తెలంగాణలో నిజమైన కాంగ్రెస్ లేదని, చంద్రబాబు కాంగ్రెస్ ఉందని మాజీ వైస్ ఎంపీపీ శంకర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ టీపీ రాష్ట్ర కార్యదర్శి బుస్స రాఘవేందర్ రెడ్డి, 200 మంది గ్రామస్తులతో కలిసి బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఇప్పుడున్న కాంగ్రెస్ చంద్రబాబు కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి స్థానికుడని, పిలిస్తే పలికే వ్యక్తి అని మనమంతా రోహిత్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రజలు రేవంత్‌రెడ్డిని నమ్మొద్దని సూచించారు. తాను బీఆర్‌ఎస్ పార్టీకి పని చేస్తానని స్పష్టం చేశారు.